---

ఈ పరీక్షలో తనకు ఏం ప్రయోజనం కలుగు అని తనంతనైన అడగదేమి మనసు ..

తీయని తృప్తి కలుగుతుందో తీరని నొప్పి మిగులుతుందో ..

ఇది వరం అనాలో శాపం అనాలో తేల్చుకోదెందుకో ...

పొందేదేమిటో పోయేదేమిటో ఏమో ...

అసలీ మార్గమెందుకో ఎంచుకుందో హృదయం తనే ఎపుడూ ..

గెలుపందించునో ...హో గెలుపే ఓడించునో ..

జరిగేదేమిటంటే ఏం చెప్పనంది సమరం ఫలితమేదో...

గతమేదో తరుముతుంటే ఆ స్మృతులు చేరతకుంటే మది తపన తీర్చగల చెలిమి దొరుకుతుందా

జన్మను మలుచుకున్న సత్యం నమ్మదు సులువుగా ప్రపంచం

ఆ మార్పు ఏమి సాధించేనంటే ఏం చూపగలదు సాక్షం

ఒంటరి యాత్రలో ఎంతటి యాతనో ఆయన మోయక తప్పదేమో ఏకాకి గుండె భారం ఎన్నాలైనా

ఏ తుది తీరమో చూపించే ఎదే పరమర్ధమో లోకం తెలుసుకునేలా చేయగలదా కాలం ఎన్నడైనా

www.telugulyrics.org